RNI NO: APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
MAHI NEWS
Epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 163, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8 వెల రూ. 2 ఆదివారం -13- సెప్టెంబర్ - 2026
Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

విలేకరులు కావలెను
మహి న్యూస్
ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
-: సంప్రదించండి :-
9059585898



## అధికార పిరమిడ్‌ను బద్దలుకొట్టాలి.. ప్రపంచ పాలనలో 'గ్లోబల్ సౌత్' వాటా పెరగాలి: బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ

- న్యూఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సును లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రపంచ పాలనలో గ్లోబల్ సౌత్ దేశాలకు కీలక పాత్ర దక్కాలని స్పష్టీకరణ
- అధికారాల పిరమిడ్‌ను భాగస్వామ్య వేదికగా మార్చాలని పిలుపు
- బ్రిక్స్ సంస్కరణల కోసం మూడు స్తంభాలతో రోడ్‌మ్యాప్ ప్రతిపాదన
- ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామని, ఎవరికీ వ్యతిరేకం కాదని ఉద్ఘాటన

2లో

## అరుదైన నాణెం.. వేలంలో కోట్లు పలికిన 130 ఏళ్ల నాటి నాణెం



- 1894-ఎస్ బార్బర్ డైమ్ వేలంలో రూ.10 కోట్లకు పైగా ధర
- 24 నాణేలను మాత్రమే ముద్రించిన శాన్ ఫ్రాన్సిస్కో మింట్
- ప్రస్తుతం మనుగడలో 9 నాణేలు
- 36 ఏళ్ల తర్వాత మార్కెట్లోకి

2లో




## గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

- వేకువజామున పవిత్ర నిర్మాల్య సేవ
- తైలాభిషేకం, వాకచార్థ్, శంఖాభిషేకం సేవల్లో పాల్గొన్న
- ఉప ముఖ్యమంత్రి

కేరళం : రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో

2లో



## ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం.. పేదల ఖర్చు తగ్గిస్తాం

- ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే నెం.1 స్థానం దక్కింది
- 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి
- విజయవాడలో భారీ వర్షం.. రహదారులు జలమయం
- రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం: జేపీ నడ్డా

2లో

# అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం..

### చంద్రబాబు పాలనలో ఏపీ సురక్షితంగా ఉంటుంది: నడ్డా

- ★ చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటీలను ప్రారంభించిన నడ్డా
- ★ సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి
- ★ విజన్, నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబుని ప్రశంస




అమరావతి: విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... మిగతా 2 లో



2లో

## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?.. డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

- మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్
- ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయని విమర్శ
- నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం
- నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

### బ్రిక్స్ సదస్సు: జిన్‌పింగ్‌కు రామేశ్వరం ఆలయ

# విశిష్టతను వివరించిన మోదీ

### ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం

- ప్రపంచ నేతలకు స్వాగతం పలికే వేదికపై రామేశ్వరం ఆలయ చిత్రం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించిన ప్రధాని మోదీ
- మానవతే ప్రథమం స్ఫూర్తితో భారత్ అధ్యక్షత వహిస్తోందని వెల్లడి
- బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ కలుపుకొని పోవాలని మోదీ పిలుపు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన మిగతా 2 లో

# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

### దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు

- : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం




హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి మిగతా 2 లో

### దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

### గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

- ➢ మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- ➢ నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- ➢ బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మిగతా 2 లో



2లో

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం.. కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

- మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు
- వెంటనే రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం
- కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం
- సురేఖతో నేరుగా మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్



2లో

- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత
- మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం

# మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం !

**– టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి**

**పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి, టిపిసిసి మెంబర్ డాక్టర్ రితిక్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు పుల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, అయ్యప్ప స్వామి దేవాలయం శాశ్వత ధర్మకర్త పాలాది శ్రీనివాస్ తో కలిసి మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందజేశారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి శాశ్వత ధర్మకర్త పాలాది శ్రీనివాస్ గుప్తా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ పిసిసి సభ్యులు రితిక్ రెడ్డి పాల్గొని ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రజిత వెంకటేష్, పరిగి మండల పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అక్బర్, కౌన్సిలర్ యూసుఫ్, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు గనే మోని శ్రీనివాస్, ఫిరంగి వెంకటరామిరెడ్డి, రవి కాంత్ రెడ్డి, మల్లేష్, కుడుముల యాదయ్య, సుల్తాన్, రాధాకృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ నేతలు శశికళ ఆనంద్, సురేఖ రెడ్డి, విజయలక్ష్మి, సరిత, కాలనీవాసులు మాధవరెడ్డి, మాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన

**– టీపీసీసీ మెంబర్ డా.టి.రితిక్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్):: పరిగి పట్టణంలోని నంబర్ వన్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్,వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి యువ నాయకులు,టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విజేత జట్ల క్రీడాకారులను అభినందించిన డాక్టర్ టి.రితిక్ రెడ్డి , క్రీడలు యువతలో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## విజేత జట్లకు షీల్డులు, బహుమతులు అందజేసి క్రీడాకారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మున్సిపల్ కోఆప్షన్ఆంజనేయులు , పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణ రెడ్డి, పరిగి పిఎసిఎస్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ఫేజ్-2పై వికారాబాద్

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం!



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ దారాసింగ్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ఫేజ్--2 కార్యక్రమంపై ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనాలిసిస్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా సంబంధిత అధికారుల ఎదుట హాజరై, తమ అడ్రస్‌కు సంబంధించిన 12 రకాల ప్రూఫ్‌లలో ఏవైనా రెండు ఆధారాలు సమర్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సూచించడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

# కూటమి ప్రభుత్వంలో వైద్యరంగానికి మహర్దశ

**– ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం, మహి న్యూస్ సెప్టెంబరు 12: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైద్యం, విద్య రంగాలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు తీస్తోందని స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 23.75 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ శనివారం ప్రారంభమైన సందర్భంలో ఆయన మాట్లాడారు. ఈ నూతన బ్లాక్ అందుబాటులోకి రావడం వల్ల దాదాపు 50 శాతం మరణాలను నివారించవచ్చని, కోవిడ్ వంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేలా 25 ఐసోలేషన్ పడకలతో సహా డయాలసిస్, క్యాథ్ లాబ్, రెండు శస్త్రచికిత్స గదులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలోనే ఇక్కడ 50 మందికి పైగా ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. ఈ భవనాన్ని విజయవాడ నుంచి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా, స్థానికంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రంథాలయం, సభామండపం నిర్మాణ పనులతో పాటు మరో ఐఓసీఎల్ ద్వారా అభివృద్ధి పనులు త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఆసుపత్రి విస్తరణకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఇక్కడే సూపర్ స్పెషాలిటీ సేవలు, రోగుల సహాయకుల కోసం ప్రత్యేక వసతి గృహాలు, చెల్లింపు గదులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యధునిక వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా నామినేట్ అయిన అందవరపు సంతోష్ కుమార్, రెడ్డి గిరిజ శంకర్, ఉమామహేశ్వరి, బలివాడ ప్రసాద్, నాగేంద్రలను ఘనంగా సన్మానించగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు అత్యవసర, నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ

## – కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

## శ్రీకాకుళం జీజీహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం



శ్రీకాకుళం మహి న్యూస్ సెప్టెంబర్ 12: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు వర్చువల్ విధానంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ బ్లాక్ ను ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు. ఈ మేరకు డిల్లీ లోని కార్యాలయం నుండి తన సందేశాన్ని విడుదల చేశారు. ఈ బ్లాక్ అందుబాటులోకి రావడంతో అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో చికిత్స అందించే జీజీహెచ్ సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం ఎంపీగా జీజీహెచ్ తనకు ఎంతో ప్రత్యేకమైనదని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "జీజీహెచ్ కేవలం ఒక ఆసుపత్రి కాదు.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో అండగా నిలిచే దేవాలయం లాంటిది" అని అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్నారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జీజీహెచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది, రోగుల నుంచి నేరుగా అవసరాలు, సమస్యలు, సూచనలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### అత్యాధునిక వైద్య సదుపాయాలు

రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్‌లో అత్యవసర వైద్య సేవలకు అవసరమైన కీలక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఇందులో ఎంసీహెచ్ సదుపాయాలు, డయాలసిస్, ఎమర్జెన్సీ వార్డులు, ఐసీయూ వార్డు, ఆపరేషన్ థియేటర్లు, క్యాథ్ ల్యాబ్, సీసీయూ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు ఉంటాయని వివరించారు."ఇవి కేవలం కొత్త భవనాలు, కొత్త పడకలు మాత్రమే కాదు. అత్యవసర పరిస్థితుల్లో ఒక కుటుంబానికి అందించే ఆశ.. ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం.. పేద కుటుంబానికి అందే నాణ్యమైన వైద్యం" అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

### సిఎస్ఆర్ సహకారంతో మరిన్ని వైద్య పరికరాలు

జీజీహెచ్‌లో ఆధునిక వైద్య పరికరాల అందుబాటుపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర మంత్రి తెలిపారు. గత ఏడాది బోయింగ్ సంస్థ సహకారంతో సుమారు రూ.45 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందించామని చెప్పారు. అదేవిధంగా ఐఓసీఎల్ సహకారంతో సుమారు రూ.4.50 కోట్ల విలువైన ఆధునిక వైద్య పరికరాలను అందించేందుకు ఎంఓయూ పూర్తయిందని, ఈ పరికరాలను త్వరలోనే ఆసుపత్రికి తీసుకురానున్నామని తెలిపారు. జీజీహెచ్‌లో లెక్చర్ హాల్, ఆడిటోరియం, హాస్టల్ బ్లాకులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సుమారు రూ.2 కోట్ల విలువైన ఫర్నిచర్ అవసరాలను కూడా పరిష్కరించి, వైద్య విద్యార్థులు, సిబ్బంది, ప్రజలకు మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం

ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ కూడా ఎంతో ముఖ్యమని రామ్మోహన్ నాయుడు అన్నారు. జీజీహెచ్ ప్రాంగణంలో డ్రైనేజీ, శానిటేషన్, పరిసరాల అభివృద్ధి కోసం ఐఓసీఎల్ జూ= నిధుల ద్వారా సుమారు రూ.80 లక్షల పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. "రోగులకు, వారి కుటుంబ సభ్యులకు, వైద్యులు, సిబ్బందికి మెరుగైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే మా లక్ష్యం" అని అన్నారు.

### ప్రతి పిహెచ్‌సి, సిహెచ్‌సిను బలోపేతం చేయడమే లక్ష్యం

జీజీహెచ్‌ను మాత్రమే కాకుండా శ్రీకాకుళం జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బలోపేతం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రజలు ప్రతి చిన్న వైద్య అవసరానికి జిల్లా కేంద్రానికి వచ్చే పరిస్థితి ఉండకూడదని, వారి ఇళ్లకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తూ ఆధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి శ్రీకాకుళం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు.

### "శ్రీకాకుళం ప్రజల ఆరోగ్యం మన బాధ్యత.. ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందడం మన లక్ష్యం..

ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు నమ్మకమైన వైద్య కేంద్రంగా మార్చడం మన సంకల్పం" అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జీజీహెచ్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం శ్రీకాకుళం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసే ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆరోగ్య శాఖ, జీజీహెచ్ వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు, సిఎస్ఆర్ భాగస్వామ్య సంస్థలకు కేంద్ర మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. "మనమందరం కలిసి పనిచేస్తే జీజీహెచ్‌ను మరింత బలోపేతం చేయగలం.. శ్రీకాకుళం జిల్లాలో పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలను మరింత అభివృద్ధి చేయగలం.. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలం. మన శ్రీకాకుళం ఫిట్ అండ్ హెల్తీ శ్రీకాకుళంగా మారాలి" అని కేంద్ర మంత్రి ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కేంద్ర మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పనితీరే ప్రామాణికం.. గెలుపే లక్ష్యం : పసుమర్తి అనురాధ

చింతలపూడి, మహి న్యూస్, సెప్టెంబర్ 12 : చింతలపూడి పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో శనివారం చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పసుమర్తి అనురాధ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పసుమర్తి అనురాధ మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి అభ్యర్థులను 100 శాతం గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. అభ్యర్థుల ఎంపికలో పనితీరు, పార్టీకి చేసిన సేవలే ప్రామాణికమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. అత్య రాజకీయాలకు అడ్రస్ గా మారిన వైసీపీ కొన్ని అరాచక శక్తులను వెంటబెట్టుకుని తప్పుడు ప్రసారాలు చేస్తోందని, డీఎస్సీ ఉపాధ్యాయులను కూడా కించపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రతి టీడీపీ కార్యకర్త, నాయకుడు వైసీపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ... 2029 సార్వత్రిక ఎన్నికలకు ఈ స్థానిక ఎన్నికలే పునాది అని అన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయంతో, విభేదాలను పక్కనపెట్టి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రూపు రాజకీయాలకు ముగింపు పలకాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మనం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తెలిసేలా పనిచేయాలని సూచించారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి




చంటి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా కూటమికి అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యంగా చింతలపూడి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోనూ కూటమి జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి బూత్ నుంచి పార్టీని బలోపేతం చేయాలని, బూత్ కమిటీలను పటిష్టం చేస్తే విజయం మనదేనని అన్నారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సహకార వ్యవస్థను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెడుతోందని, రైతులకు అండగా నిలబడుతోందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రైతులు, సహకార సంఘాల సభ్యులంతా కూటమికే అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూటమి బలంగా ఉందని, అభ్యర్థుల ఎంపికలో కూటమి నేతలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, అలాంటి ప్రచారాన్ని కార్యకర్తలు దీటుగా తిప్పికొట్టాలన్నారు.

# సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో ఘనంగా నిర్వహించిన " ఫియెస్టా" సంబరాలు

రావులపాలెం మహి న్యూస్ సెప్టెంబర్ 12 : రావులపాలెం సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో ఫియెస్టా సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బినోయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి గా విచ్చేసిన డాన్ బోస్కో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ రజిని తోమాంద్ర మరియు అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ బోస్కో తో కలిసి రెవరెండ్ బ్రదర్ బినోయ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బినోయ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుగా ఆటపాటలు కూడా ముఖ్యమని ఇవి విద్యార్థులలో మానసిక శారీరిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడతాయని అందుకోసమే విద్యార్థులను నైట్స్ , గ్లాడియేటర్స్ , స్పార్టెన్స్ మరియు టైటాన్స్ అను నాలుగు విభాగాలుగా విభజించి వారి మధ్య ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని దీనివలన వారిలో వారికి పోటీ తత్వం అలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాన్ బోస్కో





ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ రజిని తొమ్మాంద్ర మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెంచడం వలన వారు ఏ సమస్యనైనా ఎదుర్కొని సమాజంలో నిలబడగలుగుతారని గేమ్స్ మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులు బయటపడతాయని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీ యాజమాన్యమును ఎంతగానో అభినందిస్తున్నాన ని అన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో కొందరు డాక్టర్లు గాను , ఇంజనీర్లు గాను ఇలా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని , విద్యార్థులుగా మీరు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న మీ వంతుగా సమాజసేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ బోస్కో , రెవరెండ్ సిస్టర్ నిత్య ,రెవరెండ్ బ్రదర్ శశి రాజు, కోఆర్డినేటర్లు , ఉపాధ్యాయులు , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి . ఈ పోటీలో ప్రథమ , ద్వితీయ బహుమతులు సాధించిన స్పార్టెన్స్ మరియు గ్లాడియేటర్ గ్రూపు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

### మాజీ ఎమ్మెల్యే మురళి మాట్లాడుతూ...

ఈ స్థానిక ఎన్నికలు నియోజకవర్గ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, అనుభవజ్ఞులైన నాయకులు, యువత సమన్వయంతో పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ... బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉందని, నాలుగు మండలాల్లో ఏకగ్రీవాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్‌ఛార్జులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుంతకల్లు డీఆర్ఎం కార్యాలయంలో రైల్వే సమస్యలపై చర్చ

## పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డీఆర్ఎంను కోరిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం జిల్లా, మహి న్యూస్, సెప్టెంబర్ 12: గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ చూపారు. ఈ మేరకు శనివారం గుంతకల్లులోని డీఆర్ఎం కార్యాలయంలో గుంతకల్లు రైల్వే డివిజన్ డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రితో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని వివరించారు. ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించాలని ఎంపీ కోరారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్ఎంను కోరారు. గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఎంపీ సూచించారు.



# గుంతకల్లులో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ ప్రారంభం

## స్థానికంగానే వైద్య పరీక్షలు.. ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా




అనంతపురం జిల్లా/ గుంతకల్లు మహి న్యూస్ । సెప్టెంబర్ 12: గుంతకల్లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీని శనివారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలు, 10 అత్యవసర వైద్య సంరక్షణ విభాగాలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల పథకం కింద రూ.249 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో చేపట్టిన 22 ప్రాజెక్టుల్లో భాగంగా గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. గుంతకల్లులో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ అందుబాటులోకి రావడం గుంతకల్లు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు.



వివిధ రకాల వైద్య పరీక్షలను స్థానికంగానే నిర్వహించుకునే అవకాశం కలగడంతో వ్యాధులను సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించడం మరింత సులభతరం అవుతుందన్నారు. ముఖ్యమైన వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఈ సౌకర్యం మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంతకల్లు నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా. ఈ.వెంకటరావు, ఏరియా ఆసుపత్రి వైద్య పర్యవేక్షణాధికారి డా. ఆర్. అజేంద్రరావు, ఆర్ఎంఓ డా. జయవర్ధన్ రెడ్డి, వైద్యులు, సీనియర్ రెసిడెంట్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్టిచేతులతో మట్టి గణపతుల తయారీ

## పర్యావరణ పరిరక్షణకు చిన్నారుల సందేశం



కామనగరువు,మహి న్యూస్,సెప్టెంబర్ 12: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కామనగరువు ఆదిత్య స్కూలులో చిన్నారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మట్టి గణపతి విగ్రహాలను కళాత్మకంగా తయారుచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. చిన్నారులు తమ చిట్టిచేతులతో వివిధ ఆకృతుల్లో మట్టి గణపతి విగ్రహాలను రూపొందించారు. సంప్రదాయ పద్ధతిలో సహజసిద్ధమైన మట్టితో తయారుచేసిన విగ్రహాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వినాయక విగ్రహాల తయారీతో పాటు వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని అందించారు. ప్రస్తుతం గణపతి విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పి.ఒ.పి.), రసాయనాలతో కూడిన ఎనామిల్ రంగులను ఉపయోగించడం వల్ల నిమజ్జనం అనంతరం నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని విద్యార్థులు తెలిపారు. అందుకు భిన్నంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలు నిమజ్జనం సమయంలో నీటిలో సులభంగా కలిసిపోతాయని, తద్వారా పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని వివరించారు. “పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతిని కూడా కాపాడాలి” అనే సందేశాన్ని తమ మట్టి గణపతుల ద్వారా చిన్నారులు చాటిచెప్పారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. చిన్నారుల ప్రతిభను, సృజనాత్మకతను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు అభినందించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 14న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు



కర్నూలు, సెప్టెంబర్ 12: (మహి న్యూస్): వినాయక చవితి పండుగ సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఆ రోజు నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం జరగదని పేర్కొన్నారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో క్యాంపు కార్యాలయానికి రావద్దని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# గుంతకల్లు నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు రూ.8.03 కోట్ల నిధులు

## ఆలూరు రోడ్డు-బంటనహాల్, జి.కొట్టాల-ఖాజీపురం రహదారులకు భూమి పూజ

అనంతపురం జిల్లా/ గుంతకల్లు మహి న్యూస్ । సెప్టెంబర్ 12: గుంతకల్లు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ప్రత్యేక పెట్టుబడి కోసం రాష్ట్రాలకు సహాయ పథకం కింద మొత్తం రూ.8.03 కోట్లతో





చేపట్టనున్న రెండు బీటీ రహదారి పనులకు శనివారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలూరు రోడ్డు నుంచి బంటనహాల్ గ్రామం వరకు సుమారు 6.5 నుంచి 7 కిలోమీటర్ల మేర బీటీ రహదారి నిర్మాణానికి రూ.4.23 కోట్ల నిధులు కేటాయించారు. ఈ పనులకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ రహదారులు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తోందన్నారు.

### జి.కొట్టాల-ఖాజీపురం రహదారికి రూ.3.80 కోట్లు

గుంతకల్లు పట్టణ సమీపంలోని జి.కొట్టాల గ్రామం నుంచి ఖాజీపురం వరకు ప్రత్యేక పెట్టుబడి కోసం రాష్ట్రాలకు సహాయ పథకం నిధులతో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు కూడా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజల రవాణా కష్టాలను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల డైరెక్టర్లు, చైర్మన్లు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా క్రికెట్‌కు మరింత ప్రోత్సాహం అవసరం...!

## మహిళలు కోరుకున్న రంగంలో రాణించేలా అండగా నిలవడమే నిజమైన సాధికారత

## ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ




కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 12: మహిళా క్రికెట్‌కు దేశవ్యాప్తంగా ఆదరణ, గుర్తింపు పెరుగుతున్నప్పటికీ.. ప్రతిభ కలిగిన క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు కుటుంబం, సమాజం నుంచి మరింత మద్దతు అవసరమని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ అన్నారు. కడప శివార్లలోని కే.ఎస్.ఆర్.ఎం. ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన ఆర్.ఎక్స్.ఎస్. జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్, యాంకర్ రాములమ్మ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. మహిళా క్రికెట్‌కు దాదాపు ఐదు దశాబ్దాల చరిత్ర



ఉన్నప్పటికీ, గత కొన్నేళ్లుగా మాత్రమే దేశంలో దీనికి విస్తృత గుర్తింపు, ఆదరణ లభిస్తోందన్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు ఆటలో చూపిస్తున్న పట్టుదల, అంకితభావంతో పురుషులకు ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తోందని, మహిళా క్రికెట్ మ్యాచ్‌లకు ప్రేక్షకాదరణ, వీక్షకుల సంఖ్య గణనీయంగా పెరగడం అభినందనీయమన్నారు. గతంలో ‘మెన్ ఇన్ బ్లూ’గా గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉండగా.. ఇప్పుడు ‘లేడీస్ ఇన్ బ్లూ’ అని కూడా గర్వంగా చెప్పుకునే స్థాయికి మహిళా క్రికెట్ చేరుకోవడం సంతోషకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా క్రికెట్‌లో అపారమైన ప్రతిభ ఉందని డా. శైలజ పేర్కొన్నారు. యువ క్రీడాకారిణుల్లో కనిపిస్తున్న ఆసక్తి, పట్టుదల అభినందనీయమన్నారు. విజయం సాధించిన తర్వాత మాత్రమే క్రీడాకారిణులను అభినందించడం కాకుండా.. వారు తమ ప్రయాణాన్ని ప్రారంభించిన నాటి నుంచే కుటుంబ సభ్యులు, సమాజం ప్రోత్సహించాలని సూచించారు. మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న అమర్, రాజారెడ్డిని అభినందించారు. శ్రీచరణి వంటి క్రీడాకారిణుల విజయాలు మరింత మంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడల్లోకి వచ్చే అమ్మాయిలకు ఇంటి నుంచే అనేక ప్రశ్నలు, అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆమె అన్నారు. ఎండలో ఆడితే రంగు తగ్గిపోతుందని, భవిష్యత్తులో వివాహానికి ఇబ్బందులు వస్తాయని చెప్పడం వంటి ఆలోచనలు మారాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి మాటలను అధిగమించి క్రీడలపై ఆసక్తితో ముందుకు సాగుతున్న క్రీడాకారిణులకు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. “మహిళా సాధికారత అంటే కేవలం చదువు చెప్పించడం కాదు. ఒక అమ్మాయి తాను ఇష్టపడిన రంగంలో, తాను చేయాలనుకున్న పనిలో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించి, చివరి వరకు ఆమెకు వెన్నంటి ఉండటమే నిజమైన మహిళా సాధికారత” అని డా. శైలజ స్పష్టం చేశారు. క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదని, ఓటమిని ఎదుర్కొన్నా మళ్లీ ప్రయత్నించడం, కిందపడినా తిరిగి లేచి ముందుకు సాగడం నేర్పుతాయని అన్నారు. క్రీడాకారిణుల పట్టుదలను ప్రతి అమ్మాయి స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా అధిగమించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరింత మంది క్రీడాకారిణులు భవిష్యత్తులో భారత జాతీయ క్రికెట్ జట్టులో చోటు సంపాదించాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా మహిళా క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్.ఎక్స్.ఎస్. జట్టు మరిన్ని విజయాలు సాధించాలని డా. శైలజ ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి సమర సన్నద్ధం

## కడపలో టీడీపీ-బీజేపీ-జనసేన ముఖ్య నాయకుల సమావేశం.. సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయం



కడప, మహి న్యూస్, సెప్టెంబర్ 12: స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలను సన్నద్ధం చేసే దిశగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కడపలో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలనే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని నాయకులు నిర్ణయించారు. ఎన్నికల నేపథ్యంలో మూడు పార్టీలకు చెందిన శ్రేణులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.

### కూటమి విజయం ఖాయం: భూపేష్ రెడ్డి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై నాయకులతో చర్చించినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో కూటమికి



జిల్లాలో 100 శాతం విజయాన్ని ప్రజలు అందించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

### వైసీపీ ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం: ఆదినారాయణ రెడ్డి

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా కూటమి పనిచేస్తుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక ఇబ్బందులకు పాల్పడిందని, నామినేషన్ పత్రాలను సైతం చించివేసిన సందర్భాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ విషయంలో జగన్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పులివెందులలోనూ వైసీపీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తప్పదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేసి విజయం సాధించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల మధ్య సమన్వయంతో కూడిన మూడు ఇంజిన్ల ప్రభుత్వంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని అన్నారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు.

### సమన్వయ బృందం ఏర్పాటు: వరప్రసాద్

జనసేన ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కూటమి పార్టీల తొలి సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. టీడీపీ, బీజేపీ, జనసేనలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతాయని, 2024 ఎన్నికల్లో సాధించిన 100 శాతం విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి: శ్రీనివాసుల రెడ్డి

టీడీపీ నాయకుడు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల మధ్య సమన్వయంతో, ఒక నిర్దిష్ట కార్యాచరణతో ఎన్నికలను ఎదుర్కొంటామని తెలిపారు.

### జిల్లాలో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తాం: సుబ్బారెడ్డి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సమష్టిగా కృషి చేస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ విధానాలకు భిన్నంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా సమావేశం కొనసాగింది.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT.15-603/1, RAJU ROAD, KAMAL NAGAR, ANANTHAPURAMU, ANDHRA PRADESH - 515001.PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL.. RNI NO : APTEL/26/A7631. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# సోమవారం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దు

## వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ సెలవు

పల్నాడు జిల్లా, మహి న్యూస్। సెప్టెంబర్ 12: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఈ నెల 14వ తేదీ సోమవారం పల్నాడు జిల్లాలో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహించడం లేదని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు. ఇప్పటికే దాఖలు చేసిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవాలన్నా 1100 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ సమస్యలను ఆన్‌లైన్‌లో వీవవసిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మట్టి వినాయకుని పూజించండి... పర్యావరణాన్ని కాపాడండి...



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 12 : మట్టి వినాయకుని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణ హితంగా ఉంటుందన్నారు. రసాయనాలు గల రంగుల విగ్రహాలు వినియోగించడం ద్వారా పర్యావరణం, ముఖ్యంగా జలవనరులు కలుషితం అవుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ సొంత బాధ్యతగా భావించాలని అన్నారు.

### నిర్దేశిత ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలి

విగ్రహాలను నిర్ణయించిన ప్రత్యేక నిమజ్జన ప్రదేశాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (బూజదీ) విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసిందని చెప్పారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను జలాశయాలు, నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం జరుగుతుందని, తద్వారా నీటి నాణ్యత దెబ్బతింటుందని అన్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల్లోను పర్యావరణహిత విగ్రహాలను ఉపయోగించాలని సూచించడం జరిగిందని తెలిపారు. రంగులు వినియోగిస్తే పర్యావరణ హిత రంగులు మాత్రమే వినియోగించాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి నాణ్యత దెబ్బతినకుండా నివారించుటకు సి.పి.సి.బి మార్గదర్శకాలను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# చొల్లంగి వద్ద రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 12: చొల్లంగి హరిత కళాశాల సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఉప్పలంక నుంచి చేపలు విక్రయించేందుకు మట్లపాలెం మార్కెట్‌కు వెళ్తున్న ఆటోను యానాం వైపు నుంచి వేగంగా వచ్చిన మోటార్‌సైకిల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఉప్పలంకకు చెందిన బొడ్డు వెంకటేశ్వరరావు (50) అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్ నాగబాబు, మృతుడి కుమారుడు బొడ్డు తబన్‌బాబుకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కోరంగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నసమారాధన

## 1300 మంది భక్తులకు అన్నదానం.



యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 12: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో రెడ్డి రాజుల కాలం నాటి అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ శనివారం సుమారు 1300 మంది భక్తులకు ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. మోకా సురేష్ కుటుంబ సభ్యులు, ఆలయ భక్తులు అందించిన సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమాభిమానాలతో భోజన వసతి కల్పించి అన్నప్రసాదాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నసమారాధనలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కాగా, శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నేటికి సంవత్సరం కాలం పూర్తయిందని ఆలయ అర్చకులు పెద్దింటి ఆచార్యులు తెలిపారు. గత ఏడాది కాలంగా ప్రతి శనివారం దాతల సహకారంతో నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి అందిస్తున్న సహాయ సహకారాల వల్లే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. భవిష్యత్తులో కూడా దాతలు, భక్తుల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. అన్నసమారాధన కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దాతల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# విద్యా సేవకు అరుదైన గౌరవం..

## షబ్బీర్ హుస్సేన్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




కాకినాడ,మహి న్యూస్,సెప్టెంబరు12: చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవ వేడుకలు, టీచర్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కరించారు. ఈ క్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు షబ్బీర్ హుస్సేన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయనకు ఆర్జేడీ జి. నాగమణి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, విద్యారంగానికి షబ్బీర్ హుస్సేన్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో చేయూత చారిటబుల్ సొసైటీ చైర్మన్, ఫౌండర్ డా. ఎం. రవికుమార్, సెక్రటరీ చింతా నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.249 కోట్లతో రాష్ట్రంలో 22 వైద్య ప్రాజెక్టులు ప్రారంభం

## 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలు అందుబాటులోకి

పల్నాడు జిల్లా, మహి న్యూస్, సెప్టెంబర్ 12: రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూ.249



కోట్ల వ్యయంతో చేపట్టిన 22 వైద్య ప్రాజెక్టులను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలు అందుబాటులోకి వచ్చాయి. క్రిటికల్ కేర్ యూనిట్ల ద్వారా సుమారు 500 క్రిటికల్ కేర్ పడకలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అత్యాధునిక శస్త్రచికిత్స గదులు, అల్ట్రాసౌండ్ సేవలతో పాటు గుండె



వైద్యం, మూత్రపిండాల వైద్యం, నాడీ సంబంధిత వైద్యం, న్యూరో శస్త్రచికిత్స వంటి కీలక వైద్య విభాగాల సేవలు అందుబాటులోకి రానున్నాయి.

### లింగంగుంట్లలో ఆధునిక సమగ్ర ప్రయోగశాల





నరసరావుపేట పరిధిలోని లింగంగుంట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో రూ.1.25 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలను కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రయోగశాల అందుబాటులోకి రావడంతో నరసరావుపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధునిక వైద్య పరీక్షలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. వివిధ రకాల వైద్య పరీక్షలను స్థానికంగానే నిర్వహించుకునే అవకాశం కలగడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా కానుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ సమగ్ర ప్రయోగశాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే జిల్లాలో 'సంజీవని' కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ జిల్లా/తుని, మహి న్యూస్, సెప్టెంబర్ 12 : రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు మరియు 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ ల ప్రారంభోత్సవంలో భాగంగా, కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని తుని ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐపిహెచ్ఎల్ ల్యాబ్‌ను గౌరవ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం వర్చువల్ విధానం లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ నిధులతో దాదాపు రూ.1.25 కోట్లతో తుని ఏరియా ఆసుపత్రి లో సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలను గౌరవ కేంద్ర ఆరోగ్యశాఖమంత్రివర్యులు, రాష్ట్రముఖ్యమంత్రివర్యులు,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. వర్చువల్ విధానం లో తుని ఏరియా ఆసుపత్రి నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.... వైద్య పరీక్షల నిమిత్తం గతం లో శాంపిల్స్ సేకరించి ఫలితాల కోసం కాకినాడ, విశాఖపట్నం లేదా విజయవాడ పంపించి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేదని,ఇకపై ఆ అవసరం లేకుండా తుని ఏరియా ఆసుపత్రిలోనే స్థానికంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించు కునేలా ఈ అడ్వాన్స్‌డ్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.. ఈ ల్యాబ్ ద్వారా సాధారణ పరీక్షలతో పాటు దాదాపు 130 రకాల కొత్త మరియు అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహిస్తారనివెల్లడించారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించి నిర్ధారించే అవకాశం ఈ ల్యాబ్ ద్వారా లభిస్తుందన్నారు. అలాగే థైరాయిడ్,హార్మోన్ ఇంబ్యాలెన్స్ (వివిధ రకాల హార్మోన్ల లోపాలు) సంబంధిత పరీక్షలను కూడా ఏరియా ఆసుపత్రి లోనే చేసుకోవచ్చని చెప్పారు. గౌ.రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు వారి ప్రత్యేక శ్రద్ధ ద్వారా, ముఖ్యంగా 'హార్మోన్ ఎనలైజర్' యంత్రం అందుబాటులోకి వచ్చి ఈ రోజు ఈ సేవలను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు.

సాధారణ ప్రజలు ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లి అధిక మొత్తం లో డబ్బులు ఖర్చు చేసుకోనవసరం లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే పూర్తి ఉచితంగా ఈ సేవలను పొందే అవకాశం కలిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'సంజీవని' కార్యక్రమం ద్వారా పేదల ఇంటి వద్దకే వైద్య సేవలు అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ పథకం ద్వారా కేవలం సాధారణ వైద్యులే కాకుండా స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ప్రత్యేక వైద్య సంరక్షణ లభిస్తుందని తెలిపారు. రాబోయే నెలల్లో గౌరవ ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా కాకినాడ జిల్లాలో కూడా ఈ 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు. ఈ ల్యాబ్ ఏర్పాటుకు మరియు కార్యక్రమ విజయ వంతానికి సహకరించిన సెకండరీ హెల్త్ డైరెక్టర్, డీసిహెచ్ఎస్, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు పూర్తి సాంకేతిక సపోర్ట్ అందించిన ఏపీఎంఐడిసి అధికారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### తుని ఏరియా ఆస్పత్రి రూపురేఖలు మారుస్తున్నాం

### పేదలకు మేలైన వైద్య సేవలే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### గౌ.రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు తుని శాసనసభ్యురాలు యనమల దివ్య

మాన్య ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి "హ్యాపీ, హెల్దీ, వెల్దీ ఆంధ్రప్రదేశ్" ఆశయానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం మరియు అన్ని శాఖలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగానే తుని ఏరియా ఆస్పత్రికి కేంద్ర ప్రభుత్వం అందించే 'పీఎం ఏబీహెచ్ఐఎం' నిధుల ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐపీహెచ్ఎల్ ల్యాబ్‌ను మంజూరు చేయించి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వెల్లడించారు. ప్రస్తుతం తుని ఏరియా ఆస్పత్రిలో దాదాపు 100 బేసిక్ వైద్య పరీక్షలు ఉచితంగా జరుగుతుండగా, ఈ ఐపీహెచ్ఎల్ ల్యాబ్ ప్రారంభంతో అదనంగా మరో 34 అత్యంత కీలకమైన పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్, చిన్న పిల్లలలో వచ్చే క్యాన్సర్‌లు, బ్లడ్ క్యాన్సర్, మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు థైరాయిడ్, క్రిటికల్ కల్చర్ పరీక్షలను కూడా ఇకపై ఇక్కడే నిర్వహించ నున్నట్లు చెప్పారు. శాంపిల్స్‌ను ఎక్కడికీ బయటకు పంపకుండా, రిపోర్టులు కూడా ఇక్కడే త్వరితగతిన ఇచ్చేలా ఈ ల్యాబ్ రూపుదిద్దుకుందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే థైరాయిడ్ పరీక్షల ఆవశ్యకతపై తాను గళం విప్పానని, ఏ వైద్యుడి వద్దకు వెళ్లినా సీబీపీతో పాటు థైరాయిడ్ టెస్ట్ రాస్తున్న తరుణంలో పేదలకు ఈ ల్యాబ్ సేవలు ఎంతగానో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. తన విన్నపాన్ని సానుకూలంగా పరిగణించి వేగంగా అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండు సంవత్సరాల ప్రక్రియ అయినా సరే, ఇచ్చిన మాట ప్రకారం పని పూర్తి చేసి చూపామని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి నమ్మకం ఏర్పడిందని అన్నారు. దీంతో పాటు, ఎంతో చరిత్ర కలిగిన తుని పురాతన ఆస్పత్రి భవనం రినోవేషన్ కోసం జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా ఆయన తక్షణమే స్పందించి హెచ్‌డిఎస్ నిధుల ద్వారా రూ. 2.3 కోట్లు మంజూరు చేశారని, ఈ పనుల ద్వారా మొదటి అంతస్తులోని బ్లడ్ బ్యాంక్ పునర్నిర్మాణం, ఆపరేషన్ థియేటర్‌తో కూడిన ప్రత్యేక ఆప్తమాలజీ (కంటి వైద్య) విభాగం ఏర్పాటు తో పాటు 5 వార్డుల ఆధునీకరణ పనులు జరుగుతాయని, వచ్చే మార్చి నాటికి ఈ పనులన్నీ పూర్తయి అందుబాటులోకి వస్తాయని వివరించారు. పేద ప్రజలకు ఆర్థిక భారం లేకుండా, ఎలాంటి కష్టాలు కలగకుండా చూడటమే మన కూటమి ప్రభుత్వ ప్రధానఉద్దేశ్యమని ...ప్రజలకు అత్యుత్తమ పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వ పనితీరుకు ఈ రోజు ప్రారంభించిన ఐపిహెచ్ఎల్ ల్యాబ్ ఒక నిదర్శనమన్నారు. 2024కి ముందు ఉన్న తుని ఆస్పత్రికి, 2024 తర్వాత కూటమి ప్రభుత్వంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని, చేతల్లో అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని, రాబోయే రోజుల్లో తుని ఏరియా ఆస్పత్రిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని యనమల దివ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న డి సి హెచ్ ఎస్ డాక్టర్ మహేశ్వర రావు, ఏ పి ఎం ఐ డి సి ఈఈ రత్నరాజు,డి ఈ శ్రీనివాస చక్రవర్తి,జిజిహెచ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ మర్రిచెట్టు నీడన 30 ఏళ్ల భక్తి తరంగం..

## మురమళ్లలో నేటికీ వీడని ఆ గణపతి బంధం!



ముమ్మిడివరం, మహి న్యూస్, సెప్టెంబర్ 12: గోదావరి పవిత్ర జలాలు, మర్రిచెట్టు చల్లని నీడ, మూడు పదుల కాలంగా తరగని భక్తిప్రపత్తులు.. ఇదీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం, మురమళ్ల పుష్కర ఘాట్ వద్ద కొలువైన వినాయక నవరాత్రి ఉత్సవాల విశిష్టత. మూడు దశాబ్దాల క్రితం గోదావరి తీరాన స్వామివారి ప్రతిమను ఉంచి, పవిత్ర స్నానాలకు వచ్చే భక్తుల పూజలతో ప్రారంభమైన ఈ ఉత్సవం, నేడు గ్రామానికే అపార భక్తి శోభను తెచ్చిపెట్టింది. అలనాడు మత్స్యకార సైకిలు వ్యాపార సంఘం నిర్మించిన చిన్న ఆలయం, నేడు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది.

### పెద్దల సంకల్పం.. యువత సమర్పణం..

నాడు గ్రామ శ్రేయస్సే ధ్యేయంగా చింతా వెర్రియ్య, యాళ్ళ సత్యం, యాళ్ళ పద్మనాభం, గొల్లకోట అబ్బుల కాపు, చింతా సత్యనారాయణ, ఆదిమూల వీరాస్వామి, తోట జయరాం, పోలిశెట్టి వెంకన్న, గండే బాలాజీ, షేక్ బాబ్జి, సమదాల పాలపు లోవ (నాని), ధూళిపూడి త్రిమూర్తులు, , పెనుపోతూ లక్ష్మణస్వామి, ఓలేటి పెదరాజు, చింతా శ్రీను, కాకి రాంబాబు తదితర పెద్దలు



ప్రారంభించిన ఈ వేడుకల సంప్రదాయాన్ని నేటి యువత ఘనంగా ముందుకు తీసుకెళ్తోంది. నాటి పెద్దల ఆశయ సాధనకు స్థానిక కమిటీ కుర్రోళ్లు, మార్కెట్ వ్యాపారులు, గ్రామ పెద్దలు ఒకటై ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు నడుం బిగించారు.

### ఉత్సవాల ప్రత్యేకతలు:

### కంటిపాపలా అలంకరణ:

ప్రత్యేక పూలమాలలు, విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం మరియు మండపం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్నాయి.

### భారీ నిమజ్జన వేడుక:

ఇప్పటికే పందిరి రాటతో అంకురార్పణ జరుపుకున్న ఈ ఉత్సవాల్లో ఆఖరి రోజున భారీ అన్నసమారాధన, విభిన్న వేషధారణలు, జానపద డప్పు వాయిద్యాల అట్టహాస నడుమ పవిత్ర గోదావరి నదిలో స్వామివారి నిమజ్జనం నిర్వహించనున్నారు.

### ముందు జాగ్రత్తలతో 'కమిటీ కుర్రోళ్లు':

ఈ నవరాత్రి మహోత్సవాలను దిగ్విజయం చేసేందుకు కమిటీ సభ్యులు యాళ్ళ సతీష్, తోట రామ్ లక్ష్మణ్, పెనుపోతూ సతీష్, కాకి సిద్దు, తోట బాబీ చంటి, అంగాని సతీష్, సమదాల పాలపు పండు, కొల్లు మహేష్, గొల్లకోటి వీరబాబు సాయి, చింతా ప్రసాద్, ఓలేటి రాజు, గండే సాయి, మధు, తమ్మన భగవాన్, పొన్నాడ వీరబాబు, చింతా విజయ్, చింతా గణేష్, చింతా ఎర్రయ్య గారి శ్రీను,తిరుమాను గంగాద్రి, దోమ బీరాస్వామి, దోమ ధనంజయ్, అంగాని బిరాస్వామి, గొల్లకోటి దుర్గా మహేష్, గొల్లకోటి మణికంఠ, తోట సత్తిబాబు తదితర యువత అహరహం శ్రమిస్తున్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT 1/702, BEHIND BHARAT PETROL PUMP, GUNTUR, A.P - 522001.PRINTED AT VSAR PUBLICATIONS178/1, ANJANEYA VAGU, KOTHAPETA,VIJAYAWADA (URBAN), N T R, A.P -520001. RNI NO : APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# వైసీపీ గుర్తింపు కార్డులను పూతలపట్టు నియోజకవర్గం లో పంపిణీ చేసిన బూమణ కరుణాకర్ రెడ్డి

## కరువు చంద్రబాబు కవల పిల్లలు.



చిత్తూరు జిల్లా పూతలపట్టు సెప్టెంబర్ 12.: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం లో వైయస్ఆర్సీపీ గుర్తింపు కార్డులను కార్యకర్తలకు శనివారం ఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా తోబుట్టువుల కరువును కూడా తీసుకొస్తారని వైఎస్ఆర్సిపి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. పూతలపట్టు నియోజకవర్గం కేంద్రమైన పూతలపట్టులో జరిగిన జగనన్న మా నమ్మకం నువ్వే కార్యక్రమం పూతలపట్టు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్





రెడ్డి కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా హామీనీ అమలు చేసిన దాఖలు లేవన్నారు. శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో వాటర్ మెన్ గా అధికారులు చెప్పడం హాస్యాస్పద మన్నారు.ఆయన పొగిడించుకోవడం తప్ప ఏ ఒక్క రోజు కూడా ఆయన ఒక ఎకరం కూడా సాగునీరు కూడా ఇవ్వలేద న్నారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలకు విశ్వాసం పూర్తిగ సన్నగిల్లిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని స్థానిక సమస్యల ఎన్నికల్లో వైసిపి అన్ని స్థానాలను చేసుకోవడం ఖాయం అన్నారు. స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు ఐక్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పూతలపట్టు సమన్వయకర్త సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి మేధావుల సంఘ సలహాదారులు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా, ఐదు మండలాల కన్వీనర్లు పాలేరు రామచంద్ర రెడ్డి, హరి రెడ్డి, బుజ్జి రెడ్డి, ధనంజయ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైయస్సార్సీపి పూతలపట్టు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీటీసి సభ్యుల కు ఘన వీడ్కోలు...

చిత్తూరు, సెప్టెంబర్ 12: చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జడ్పీటీసీ) సభ్యుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, సీఈవో రవి నాయుడు తదితరులు హాజరై జడ్పీటీసీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తవణంపల్లి జడ్పీటీసీ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ భారతి మధుకుమార్ ఐదేళ్ల పదవీకాలంలో చేపట్టిన ప్రజా సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి గ్రామీణ ప్రాంతాల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పలువురు అభినందించారు. తవణంపల్లి మండలంలోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతుల మెరుగుదల, పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు కూడా భారతి మధుకుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మహిళా అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడంతో పాటు కుటుంబ, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజాప్రతినిధిగా ప్రత్యేక గుర్తింపు పొందారని




పలువురు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారని తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ భారతి మధుకుమార్ మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మండలంలోని ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించిన అధికారులు, సిబ్బంది, తోటి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మరియు తనపై నమ్మకంతో గెలిపించిన తవణంపల్లి మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సీఈవో రవి నాయుడు తదితరులు భారతి మధుకుమార్‌ను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. అలాగే జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులందరినీ సత్కరించి వారి సేవలను అభినందిస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా జడ్జి అరుణ సారిక

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 12: జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయపరమైన సమస్యలకు త్వరితగతిన, ఎటువంటి ఖర్చు లేకుండా, స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కారం లభించే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి అరుణ సారిక తెలిపారు. శనివారం జిల్లా కోర్టు హాల్ నందు మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు హాల్ నందు సుప్రీంకోర్టు మార్గదర్శకత్వంలో, జాతీయ న్యాయ సేవా సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా సంస్థల పర్యవేక్షణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. మొదటి అదనపు సివిల్ జిల్లా జడ్జి కోర్టు హాలు నందు 1 బెంచ్ నందు మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, ఇరు వర్గాలకు సంబంధించిన విషయాలపై మొదటి అదనపు సివిల్ జడ్జి కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసులు విచారించారు.వీజశీజూ/20/26 కేసులకు సంబంధించి. ఇరువర్గాలను రాజీ చేశారు. అనంతరం ఆర్థిక భరోసా కు సంబంధించిన ధ్రుపత్రాలను జిల్లా జడ్జి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాజిల్లా జడ్జి మాట్లాడుతూలోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో వెలువడే తీర్పులు తుది నిర్ణయాలుగా ఉంటాయని, వాటిపై తదుపరి అప్పీల్‌కు అవకాశం ఉండదని తెలిపారు.లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఈపీ కేసులు, డీవీసీ కేసులు, ఎంసీ కేసులు, బ్యాంకుల రుణ బకాయిలకు సంబంధించిన కేసులు, బీఎస్ఎన్ఎల్ కేసులు, పీఎల్‌పీకి సంబంధించిన కేసులు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్. భారతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చిత్తూరు మరియు 13 మండలాలలో ఉన్న అన్ని కోర్టులు యందు ఈరోజు లోక్ అదాలత్ లో రాజీ పడదగ్గ, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహనాల కేసులు మొదలైన కేసులు రాజీ చేయబడును. జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులలో జరిగే జాతీయ లోక్ అదాలత్ కు గాను 30 బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగింది కేసుల పరిష్కారంలో చిత్తూరు జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జిల్లా కోర్టు నందు 4 బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, వివిధ కేసులకు సంబంధించిన, ఇరు వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ల పరిశీలన నోటీసులు: చంద్రగిరి నియోజకవర్గ ప్రకటన



తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 12 : చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన ఓటర్ల సమగ్ర పరిశీలన (సర్) ప్రక్రియలో భాగంగా, వివరాలు సరిగ్గా మ్యాప్ కానివారు మరియు తప్పులు ఉన్న 92,617 మంది ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై ఓటర్లు తక్షణమే స్పందించాలని తిరుపతి ఆర్డీవో (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) విజ్ఞప్తి చేశారు.

**హాజరుకావాల్సిన వివరాలు:**

జారీ చేసిన నోటీసులలో ఇప్పటివరకు 77,705 మంది ఓటర్లు అధికారుల వద్దకు వచ్చి తమ ధ్రువపత్రాలను సమర్పించారు. ఇంకా 14,912 మంది ఓటర్లు ఈ నోటీసులకు స్పందించాల్సి ఉంది.

ఓటర్లకు సూచన: నోటీసులు పొందినవారు తమకు కేటాయించిన చివరి తేదీ వరకు వేచి చూడకుండా, రెండు లేదా మూడు రోజుల ముందుగానే సంబంధిత పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులను కలవాలి.

చర్యలు:నిర్దేశించిన ప్రభుత్వ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉండే బిఎల్ఓలను కలసి తగిన ఆధారాలు సమర్పించి, ఓటు హక్కును భద్రపరుచుకోవాలని కోరారు.

# డిసెంబర్ నెల దర్శన - వసతి కోటా విడుదల

తిరుమల , సెప్టెంబర్ 12,మహి న్యూస్ : డిసెంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల(సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను సెప్టెంబర్ 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

### 22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

### వర్చువల్ సేవల కోటా విడుదల

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల



చేయనుంది.

### 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల

అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

### శ్రీవాణి దర్శన కోటా విడుదల

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

### వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

### 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

### తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

https://ttdevasthanams.ap.gov.in

వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# టీటీడీకి రూ.కోటి విరాళం



తిరుమల,సెప్టెంబర్ 12,మహి న్యూస్ : బెంగుళూరుకు చెందిన గిరియప్ప దయానంద అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.50 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

# చంద్రబాబు నాయుడుకు శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

## ఆహ్వాన పత్రిక అందజేసిన టీటీడీ ఛైర్మన్, ఈవో



తిరుమల , సెప్టెంబర్ 12,మహి న్యూస్ : తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఘనంగా ఆహ్వానించింది. ఈ మేరకు అమరావతిలోని ముఖ్యమంత్రి నివాసంలో టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, జానకిదేవి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ ఛైర్మన్, ఈవోలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వేద పండితులు, అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# తిరుపతి నైలిట్ కేంద్రం తరలింపు అపోహ మాత్రమే . .

## విద్యార్థులు ఆందోళన చెందనవసరం లేదు



తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 12: తిరుపతి నైలిట్ కేంద్రం తరలింపు అపోహ మాత్రమేనని, విద్యార్థులు ఆందోళన చెందనవసరం లేదని నీలిట్ కార్యాలయం నందు నైలిట్ డైరెక్టర్ శశి కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్, బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న నైలిట్ కార్యాలయం నందు నైలిట్ డైరెక్టర్ శశి కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నైలిట్ డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రం ఏర్పాటుకు 2024 జనవరి 4న ఆమోదం లభించిందని, ఈ కేంద్రం నిర్వహణ బాధ్యతలను నైలిట్ చెన్నై విభాగానికి అప్పగించారన్నారు. తాత్కాలికంగా 8,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 సంవత్సరాల అగ్రిమెంట్‌తో కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించిందని, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.850.09 లక్షలు కాగా, ఇందులో ఎమ్ఈఐటీవై వాటా రూ.693.25 లక్షలని తెలిపారు. ఇప్పటివరకు విద్యార్థులు, నిరుద్యోగులు, అధ్యాపకులు తదితర 4,300 మందికి పైగా వివిధ సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు అందించారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ, వెటర్నరీ యూనివర్సిటీ, మోహన్‌బాబు యూనివర్సిటీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు పలు విద్యాసంస్థల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారుని, అలాగే సైబర్ భద్రత, సాంకేతిక అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. తిరుపతిలో శాశ్వత నైలిట్ భవనం నిర్మాణం కోసం ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో కనీసం 2 ఎకరాల స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా, స్థల కేటాయింపు ప్రక్రియ పరిశీలనలో ఉందన్నారు. జనవరి 2027 వరకు ప్రాజెక్టు మోడ్‌లో కొనసాగనున్న ఈ కేంద్రం అనంతరం పూర్తి స్థాయి స్వతంత్ర నైలిట్ కేంద్రంగా పనిచేయనుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, సైబర్ భద్రతా శిక్షణలను మరింత విస్తృతంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెప్టెంబర్ 14న జరగాల్సిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం రద్దు

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 12: సెప్టెంబర్ 14వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 14 (సోమవారం) వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్న నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గురువాయూరప్పను దర్శించుకున్న

## - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



త్రిస్సూర్, మహి న్యూస్, సెప్టెంబర్ 12 : కేరళ రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో అత్యంత పవిత్ర సేవగా భావించే వేకువజాము నిర్మాల్య దర్శనంలో ఆయన పాల్గొన్నారు. ముందురోజు చేసిన అలంకరణతో స్వామిని చేసుకునే తొలి దర్శనాన్ని నిర్మాల్య సేవగా పిలుస్తారు. ఈ సేవ కోసం శనివారం ఉదయం వేకువజామున 3 గంటలకు పవన్ కళ్యాణ్ గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. దాదాపు 30 నిమిషాలపాటు ఈ విశిష్ట సేవలో పాల్గొని తరించారు. అంతకుముందు గురువాయూర్ చేరుకున్న పవన్ కళ్యాణ్ కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. దక్షిణ ముఖద్వారం నుంచి ఆలయం లోపలికి ప్రవేశించిన ఆయన, స్వామి నిర్మాల్య దర్శనం చేసుకున్నారు. గర్భాలయంలో మూలవిరాట్టుకి నిర్వహించే ప్రత్యేక కైంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ:లి నిర్మాల్య దర్శనానంతరం సంప్రదాయం ప్రకారం నువ్వుల నూనెతో తైలాభిషేకం చేస్తారు. శంఖాభిషేకం, వాకచార్థు సేవలు నిర్వహిస్తారు. స్వామి వారికి ముందు రోజు అలంకరించిన గంధాన్ని తొలగించి అభ్యంగన స్నానం చేయించే అద్భుత సేవ గురించి ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ కు వివరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పవన్ కళ్యాణ్ పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నైరుతిలో ఉన్న వినాయకుడిని దర్శించుకుని, ఆలయ ఆచారాలను అనుసరిస్తూ గుడి వెనుక భాగంలో సాష్టాంగం చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి, అనంత పద్మనాభ స్వామి, భగవతి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయ ప్రదక్షణలో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురువాయూర్ మేల్ శాంతితోపాటు ఇతర ప్రధాన అర్చకులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి, స్వామివారి కలభం, తదితర ప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ కు ఆయుర్వేద థెరపీ చేసిన వైద్యులు ఆయనతోపాటు గురువాయూర్ శ్రీ బాలకృష్ణ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# తాతయ్యలు, నాన్నమ్మ, అమ్మమ్మలతో ఆదిత్య స్కూల్‌లో సందడే సందడి...

## ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు.




అమలాపురం, మహి న్యూస్,సెప్టెంబరు12: స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు ప్రాంగణంలో గ్రాండ్‌పేరెంట్స్ డే వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో తాతయ్యలు, అమ్మమ్మలు, నాయనమ్మలు హాజరై సందడి చేయడంతో పాఠశాల ప్రాంగణం పెద్ద సంయుక్త కుటుంబాన్ని తలపించింది. వేడుకల్లో భాగంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో పెద్దలకు పాదపూజ చేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ బి. రామప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్‌పేరెంట్స్‌ను ఘనంగా సన్మానించారు. హాజరైన వారిలో అత్యంత వృద్ధులైన దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. తాతయ్యలు, మనవళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన సరదా ఆటల్లో గ్రాండ్‌పేరెంట్స్ ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. రామప్రసాద్ మాట్లాడుతూ.. "గ్రాండ్‌పేరెంట్స్ కుటుంబానికి బలమైన వేళ్లవంటివారని . వారు అనుభవాల నిధులని . కష్టపడే తత్వం, ఓర్పు, క్రమశిక్షణ, కుటుంబ విలువలను తమ జీవితాల ద్వారా నేర్పించారు. నేటి బిజీ ప్రపంచంలో పిల్లలకు ఆత్మీయతను, జీవన విలువలను అందిస్తున్నది ఈ తరమే. పాత తరం ఆలోచనలకు, కొత్త తరం ఆశయాలకు మధ్య వారధిగా తాతయ్యలు, అమ్మమ్మలు నిలుస్తున్నారు" అన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన వారిని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు అభినందించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# 13 మందికి రూ.22.08 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసిన భూపేష్ సుబ్బరామిరెడ్డి**




జమ్మలమడుగు, మహి న్యూస్, సెప్టెంబర్ 12: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను 13 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ.22,08,053 విలువైన చెక్కులను కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం కొంతమేర తగ్గుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రమణారెడ్డి, మొదటి తరగతి కాంట్రాక్టర్ గోవిందు, రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి కొండయ్య, నాగేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..

మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి.




మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 12: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ప్రజలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, కడప వారి ఆధ్వర్యంలో శనివారం మదనపల్లె పట్టణంలోని రెడ్డప్ప నాయుడు కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.

**"మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం."**



ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. సహజసిద్ధమైన రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. వినాయక చవితి సందర్భంగా రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణహిత పద్ధతుల్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సుధా,అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే మేలు

**జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో**

**దాదాపు 500 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**




కడప జిల్లా/జమ్మలమడుగు మహి న్యూస్ । సెప్టెంబర్ 12: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి దాదాపు 500 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు.




మట్టి విగ్రహాలతో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించుకోవాలని కోరారు. వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ప్రజలకు ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా చర్యలు



కర్నూలు, సెప్టెంబర్ 12: (మహి న్యూస్): రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.





ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపకూడదని, అధిక భారంతో వాహనాలను నడపరాదని అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించి, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌తో కేసులకు త్వరిత పరిష్కారం

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి




కడప, మహి న్యూస్, సెప్టెంబర్ 12: జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయాధికారులు, పోలీసులు, న్యాయవాదులు, పత్రికా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రామ్‌గోపాల్ కోరారు. శనివారం



కడప జిల్లా కోర్టు సముదాయ ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామ్‌గోపాల్, నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఎస్. రమేష్‌కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్‌గోపాల్ మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందేలా కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సమన్వయంతో పనిచేసి న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

### ప్రమాద కేసుల్లో భారీ పరిహారాలు

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన పలు కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఏడో అదనపు జిల్లా న్యాయస్థానంలో జరిగిన ఒక కేసులో రూ.1.20 కోట్ల పరిహారం మంజూరయ్యేలా పరిష్కారం జరిగిందన్నారు. లక్ష్మీ ప్రసన్న అనే యువతి పిల్లలతో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో కాజీపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, అయితే న్యాయపరంగా అందాల్సిన పరిహారం త్వరితగతిన అందేలా కేసును పరిష్కరించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మొదటి అదనపు జిల్లా న్యాయస్థానంలో శ్రీధర్‌రెడ్డి మృతి చెందిన కేసులో ఆయన భార్య, చిన్నారి కుటుంబానికి రూ.1.30 కోట్ల పరిహారం అందేలా కేసు పరిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాదులు, బీమా సంస్థ సహకారంతో పాటు న్యాయమూర్తుల చొరవతో కేసులు త్వరితగతిన పరిష్కారం కావడం అభినందనీయమన్నారు. ప్రొద్దుటూరులోనూ రూ.1.05 కోట్ల పరిహారానికి సంబంధించిన మరో కేసు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ఈ కేసుల పరిష్కారంలో భాగస్వాములైన న్యాయమూర్తులు, న్యాయవాదులు, బీమా సంస్థల ప్రతినిధులు, ఇతర సిబ్బందికి ఆయన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



### ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

దేశంలో ప్రతిరోజూ అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్నారులు, యువత, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని రామ్‌గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగించడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే ఆ కుటుంబం పడే బాధను ఎవరూ తీర్చలేరన్నారు. ఒక హత్య జరిగినప్పుడు సమాజం తీవ్రంగా స్పందిస్తుందని, అదే రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినప్పుడు మాత్రం అంతగా పట్టించుకోవడం లేదని అన్నారు. మరణం మరణమేనని, కుటుంబ సభ్యులు, పిల్లలు పడే బాధలో ఎలాంటి తేడా ఉండదని పేర్కొన్నారు. మన కళ్లెదుటే ఎంతోమంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించి బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

### విస్తృత అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక

భవిష్యత్తులో జిల్లా కలెక్టర్, ఎస్పీ, న్యాయవాదులు, పోలీసులు, న్యాయ సేవాధికార సంస్థల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని, రహదారి నిబంధనలు పాటిస్తూ ఇతరులకు కూడా ఆదర్శంగా నిలవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణహితంగా నిర్వహించాలి..!

## అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి: కడప ఆర్డీఓ

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 12: వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, పర్యావరణహితంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో



అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి మురళి సూచించారు. శనివారం కడప ఆర్డీవో కార్యక్రమంలో



వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి రెవెన్యూ డివిజన్ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఆర్డీవో మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, వినాయక విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆర్డీఓ సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తయారీలో మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణానికి హాని కలిగించే పదార్థాల వినియోగాన్ని నివారించాలని సూచించారు. మండపాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, భద్రత, పారిశుధ్యం తదితర అంశాల్లో సంబంధిత నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. ఉత్సవాల సందర్భంగా అధిక శబ్దం, బాణసంచా వినియోగాన్ని నియంత్రిస్తూ నిర్ణీత నిబంధనలు, సమయాలను పాటించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఊరేగింపుల మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, తగినంత వెలుతురు, భద్రతా చర్యలు, పారిశుధ్య ఏర్పాట్లు కల్పించాలని ఆర్డీఓ సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనం అనంతరం పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు పారిశుధ్య సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్, పోలీసు, విద్యుత్, అగ్నిమాపక, వైద్య, పర్యావరణ, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ జిల్లా పురోగతిలో కడపకు అగ్రస్థానం..!

## నీతిఆయోగ్ సమీక్షలో జిల్లా అభివృద్ధి పురోగతిని వివరించిన కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

తిరుపతి/కడప సెప్టెంబర్ 12: ఆస్పిరేషనల్ జిల్లా కార్యక్రమం కింద వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధిస్తూ జాతీయ స్థాయిలో వరుసగా మూడు త్రైమాసికాల్లో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో.. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఆకాంక్ష జిల్లాలు, బ్లాకుల అభివృద్ధి పురోగతిపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతిఆయోగ్ సభ్యుడు డా. ఎం. శ్రీనివాస్ హాజరు కాగా.. నీతీ ఆయోగ్ రాష్ట్ర నోడల్ అధికారి కార్తీక్ రెడ్డి, సీపీవో హాజరతయ్యా, అనుబంధ శాఖల జిల్లా అధికారులు హాజయయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో నీతీఅయోగ్ పొందుపరిచిన ప్రమాణికాల్లో సాధించిన పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించారు. ఆస్పిరేషనల్ జిల్లా కార్యక్రమంలో ఆరోగ్యం--పోషకాహారం, విద్య, వ్యవసాయం--నీటి వనరులు, ఆర్థిక సమ్మిళితం, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 2025లో 78.53, జూన్ 2025లో 73.60, మార్చి 2026లో 80.06 సమ్మిళిత స్కోరుతో కడప జిల్లా జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన ఆస్పిరేషనల్ జిల్లాగా నీతిఆయోగ్ నుంచి ?6.5 కోట్ల ప్రోత్సాహక బహుమతి లభించిందని వివరించారు. ఆరోగ్య, పోషకాహార రంగంలో గర్భిణీల నమోదు,




ప్రసవ సేవలు, రక్తహీనత పరీక్షలు, సంస్థాగత ప్రసవాలు, శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమాల్లో మెరుగైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. సంస్థాగత ప్రసవాలు 100 శాతంగా ఉండగా, పీహెచ్‌సీలను ఆరోగ్య--సంక్షేమ కేంద్రాలుగా మార్చడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రమాణీకరణ, అత్యవసర వైద్య సేవలు వంటి అంశాల్లో 100 శాతం పురోగతి సాధించినట్లు చెప్పారు. విద్యారంగంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల స్థాయికి విద్యార్థుల మార్పిడి రేటు 98.13 శాతం, ఉన్నత ప్రాథమికం నుంచి మాధ్యమిక స్థాయికి 99.13 శాతంగా ఉందన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, బాలికల మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాల్లో కూడా దాదాపు పూర్తి స్థాయి పురోగతి సాధించినట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో సూక్ష్మ సాగునీటి విస్తీర్ణం 100 శాతానికి చేరగా, పశువుల టీకాలు, కృత్రిమ గర్భధారణ కార్యక్రమాల్లో 100 శాతం పురోగతి నమోదైందన్నారు. జిల్లాలో 6,388 నీటి వనరుల పునరుద్ధరణ చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, అన్ని కాలాల్లో రహదారి సౌకర్యం, ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పనులు, పౌర సేవా కేంద్రాల విషయంలోనూ 100 శాతం పురోగతి సాధించినట్లు చెప్పారు. ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమం కింద జిల్లాలోని చక్రాయపేట--కమలాపురం డివిజన్ పరిధిలోని సీకే దిన్నె, జమ్మలమడుగు మండలాలను ఎంపిక చేసి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ స్థాయిలో ఉన్న సూచికలను గుర్తించి, ప్రజలను సమీకరించడం, శాఖల సమన్వయంతో నిధులు సమకూర్చడం, ధ్రువీకరణ, లబ్ధిదారులకు అనుసంధానం, నిరంతర పర్యవేక్షణ ద్వారా సంపూర్ణ లక్ష్య సాధనకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో వినూత్న కార్యక్రమాలుగా స్మార్ట్ కిచెన్స్, ప్రాజెక్ట్ యాంట్స్, స్టార్టప్ కడప, ఇన్వెస్ట్ కడప వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ కిచెన్స్ ద్వారా పాఠశాలలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన వేడి భోజనం అందించడంతో పాటు సౌర విద్యుత్, విద్యుత్ వాహనాలు, జీవవాయు సాంకేతికత వంటి పర్యావరణహిత విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. యువతలో ఔత్సాహికతను పెంచేందుకు స్టార్టప్ కడప, పెట్టుబడిదారులకు భూమి నుంచి అనుమతులు, ప్రాజెక్టు అమలు వరకు సమగ్ర సహకారం అందించేందుకు ఇన్వెస్ట్ కడప వంటి వేదికలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాను అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు.

# మట్టి వినాయకుడినే పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## డాక్టర్ పత్తి వెంకటకృష్ణారెడ్డి.

కడప,మహి న్యూస్ సెప్టెంబర్ 12, 2026: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రకృతితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉన్నాయని, ఆ సంప్రదాయ స్ఫూర్తితో పర్యావరణహితంగా పండుగలను నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కడప ప్రిన్సిపాల్ డాక్టర్ జే. వెంకటలక్ష్మి అన్నారు. "మట్టి వినాయకుడినే పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే ప్రధాన సందేశంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కడప వృక్షశాస్త్ర విభాగం మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ప్రాంగణంలో పర్యావరణహిత వినాయక చవితి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్. రాజశేఖర్ రెడ్డి, చీఫా ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమేశ్ యాదవ్, నాగలక్ష్మి, వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం. శ్రీకాంత్ రెడ్డి, శ్రీ పి. శివరామకృష్ణ, డాక్టర్ ఎం.వి. సురేష్ బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట



సుబ్బయ్య, సుందరేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థుల స్వయంకృషితో తయారు చేసిన 150కు పైగా మట్టి వినాయక విగ్రహాలను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, కళాశాల పరిసర ప్రాంత ప్రజలకు పంపిణీ చేశారు. కళాశాల పరిసరాల్లో ప్రయాణిస్తున్న పలువురు సామాన్య ప్రజలకు కూడా మట్టి గణేశ ప్రతిమలను అందించి, పర్యావరణహిత వినాయక చవితి ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో సుమారు 20 రకాల మొక్కలు, పత్రాల నమూనాలను ప్రదర్శిస్తూ, వాటి ఔషధ ప్రాధాన్యత, ఉపయోగాలు మరియు ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్రను వివరించే సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. దీంతో వినాయక చవితి కార్యక్రమాన్ని భక్తి, సంస్కృతి, శాస్త్రీయ అవగాహన, వృక్ష వైవిధ్యం మరియు పర్యావరణ పరిరక్షణతో అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జే. వెంకటలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో వినాయక చవితికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, ప్రకృతిని దైవస్వరూపంగా భావించే మన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు, కృత్రిమ రసాయన రంగులు, ఇతర హానికర పదార్థాలు నీటిలో కలిసినప్పుడు జల కాలుష్యం ఏర్పడి, జలచరాలు, జలవనరులు మరియు పర్యావరణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రజలందరూ సాధ్యమైనంత వరకు సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని, పూజ అనంతరం పర్యావరణహిత పద్ధతుల్లో నిమజ్జనం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్



వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను విచక్షణారహితంగా పారవేయకుండా చూడటం, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ రాయబారులుగా వ్యవహరించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారు మరియు సమాజంలోని ప్రజలకు మట్టి వినాయకుల ప్రాధాన్యతను తెలియజేసి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి నుంచి లభించే సహజ మట్టితో గణేశ ప్రతిమలను తయారు చేసి, పూజ అనంతరం తిరిగి ప్రకృతిలో కలిసిపోయే విధంగా నిర్వహించడం భారతీయ సంస్కృతిలోని ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని అన్నారు. "మట్టి నుంచి గణేశుడు.. మట్టిలోకే గణేశుడు" అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా భక్తి, సంప్రదాయం, శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ బాధ్యతలను సమన్వయం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి విద్యార్థులు, అధ్యాపకులకు మట్టి నమూనాలు మరియు మట్టి గణేశ ప్రతిమలను అందజేశారు. కార్యక్రమం ద్వారా "భక్తితో వినాయకుడిని పూజిద్దాం.. ప్రకృతిని ప్రేమిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108.APTEL/26/A5325.APTEL/26/A3560.APTEL/26/A7631.APTEL/26/A7632 Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com